అధైర్యపడొద్దు అండగా ఉంటా

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి

హన్వాడ/పాలమూరు/మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 29 : ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండలం పల్లెమోనికాలనీకి చెందిన బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాలరాజు అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గురువారం గ్రామానికి వెళ్లి బాలరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్టీపరంగా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శివశక్తి నగర్‌కు చెందిన విశ్రాంత సీఐ చెన్నయ్య బుధవారం మృతి చెందాడు. గురువారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి చెన్నయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. అలాగే రూరల్ మండలం బొక్కలోనిపల్లికి చెందిన ఆటోడ్రైవర్ దేవేందర్ ఆర్థిక ఇబ్బందులతో రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మంత్రి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్ రెడ్డి, సతీశ్, మాజీ సర్పంచ్ వెంకటమ్మ, యాదయ్య, ఆంజనేయులు ఉన్నారు.

హెచ్చరిక

నా క్లైంట్ చాకలి తిరుపతయ్య తండ్రి బిన్న నాగన్న, చాకలి వెంకటయ్య, తండ్రి అయ్యన్న, నివాసము: పాలకొండ గ్రామము, మహబూబ్‌నగర్‌మం॥, మరియు జిల్లా అనువారు ఇచ్చిన సమావారము ప్రకారము సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా. స.నం. 120/ఈ. నుండి 01-03 గుం॥లు, స.నం. 49 నుండి 00-32 గుం॥లు, స.నం. 50 నుండి 00-12 గం॥లు, స.నం. 51 నుండి 00-02 గుం॥లు, స.నం 63 నుండి 00-09 గుం॥లు, మొత్తము పొలములో నా క్లైంట్‌కు సగ భాగము వాటాదారులు అందుకు సంబంధించి చాకలి కృష్ణయ్య తండ్రి రాములు, చాకలి గాలమ్మ భర్త వెంకటయ్య, చాకలి కాశన్న తండ్రి పెద్ద నాగన్న, చాకలి గోవాల్ తండ్రి పెద్ద నాగన్న, చాకలి అంజనేయులు తండ్రి శంకరయ్య, అందరి నివాసము పాలకొండ గ్రామము, క్రిష్ణుడు తండ్రి బచ్చన్న, రాజరాజేశ్వరి భర్త శాంతబాబు, నివాసము, సూరారము, గ్రామము అనువారితో పాలకొండ గ్రామ శివారు సదరు పొలముపై భాగ పరిష్కారమునకై కోర్టును ఆశ్రయించినారు. సదరు విషయమును గమనించిన కొందరు, సదరు పొలము అమ్ముటకై ప్రయత్నించుచున్నట్లుగా తెలియవచ్చినది అది పూర్తిగా చట్టవ్యతిరేకము, అతిక్రమించినవారు నా క్లైంట్ తీసుకునే చట్టపరమైన చర్యలకు పూర్తి బాధ్యులగుదురని ఈ బహిరంగ ప్రకటన ద్వారా హెచ్చరించుచున్నాము.

నీలి నర్సప్ప, న్యాయవాది
పరిమళగిరి, న్యూప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్, 9441544391

4 నుంచి తరగతులు ప్రారంభం

పాలమూరు, ఫిబ్రవరి 29: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని డాక్టర్ బీఆర్‌ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ తృతీయ సంవత్సరం సైన్స్, కంప్యూటర్ విద్యార్థులకు ఐదో సెమిస్టర్ ప్రయోగ తరగతులు ఈ నెల 4వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డా.సత్యనారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రయోగ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించిన రశీదులు, ఐడి కార్డులను తప్పక తీసుకురావాలని సూచించారు. వివరాలకు 73829 29609 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన ఉండాలి

- కలెక్టర్ రవినాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

పాలమూరు, ఫిబ్రవరి 29: భారత పార్లమెంట్, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ రవినాయక్ విద్యార్థులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నైబర్‌హుడ్‌యూత్‌పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై భారత పార్లమెంట్ గురించి విద్యార్థులకు వివరించారు. యువత పార్లమెంటరీ వ్యవహారాలపై, శాసన నిర్మాణప్రక్రియపైన పూర్తి అవగాహన కలిగి వినూత్న భారతాన్ని ఆవిష్కరించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు మాక్ పార్లమెంట్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, అమీనా ముంతాజ్‌జహాన్, అకాడమిక్ కో ఆర్డినేటర్ లావణ్య, సుధాకర్‌రెడ్డి, మద్దిలేటి, ఇమాన్యుల్, సనా, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

- నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయశ్రీహర్ష

మరికల్, ఫిబ్రవరి 29 : ఉపాధిహామీ పథకం పనుల్లో ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, టెక్నికల్ అసిస్టెంట్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలను పెంచి వారికి సరపడ పనులు కల్పించాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రదేశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ట్యాంకర్లు ఎవ్వరు తక్కువ ధరకు పెడితే వారి ట్యాంకర్లను వినియోగించుకోవాలని సూచించారు. సీసీ రోడ్లు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలకు అనువైన దగ్గర వేయాలని సూచించారు. కన్మనూర్‌లో తక్కువ మంది కూలీలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి..

మండల కేంద్రంలో సర్వే నెంబర్ 1లో గల ప్రభుత్వ భూమిని కొందరు నాలా అనుములు తీసుకొని ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని చుస్తున్నారని దానిని కాపాడాలని కలెక్టర్‌కు అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆ భూమిని రైతు బజార్ నిర్మాణానికి ఆ భూమిని ఇవ్వాలని వారు కలెక్టర్‌ను కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29: సీఎం ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి రవీంద్రనాథ్ గురువారం ప్రకటనలో తెలిపారు. 2023 కింద ఉపకార వేతనం పొందేందుకు అర్హత గల మైనారిటీ విద్యార్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో శుక్రవారం నుంచి మార్చి 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 21 వరకు విదేశీ విశ్వ విద్యాలయాల్లో అడ్మిషన్ పొందిన వారు ఈ పథకానికి అర్హులన్నారు. స్టడీ, కుల, ఇతర సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి హార్డ్ కాపీలను ఏప్రిల్15లోగా జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం ఐడీవోసీ బిల్డింగ్ రూం నెంబర్-205లో అందజేయాలన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

దేవరకద్ర, ఫిబ్రవరి 29 : దేవరకద్ర పట్టణంలోని అన్ని వార్డులోని ప్రజలు సకాలంలో తమ ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సీతానాయక్ సూచించారు. ఆదివారం పట్టణంలో ఇంటి తిరిగి పన్నులు చెల్లించాలని గృహ యజమానుల ఇంటికి వెళ్లి పన్నులు వసూలు చేశారు. పట్టణంలోని ప్రతిఒక్కరూ తమ ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి

హన్వాడ, ఫిబ్రవరి 29 : విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలని సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పదో తరగతి విద్యార్థులకు ప్రేరణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి పేరు తేవాలన్నారు. విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలన్నారు. అనంతరం పరీక్షపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, ఎంఈవో రాజునాయక్ హెచ్ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ, సీసీరోడ్ల నిర్మాణానికి చర్యలు

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29 : పట్టణంలోని 35వ వార్డు మోతీనగర్‌లోని కల్వరి కొండ, ఆంజనేయస్వామి ఆలయం ప్రాంతాల్లో గురువారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నర్సింహులు వార్డు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీ, సీసీ నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్య పనులు సకాలంలో చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నర్సింహులు, నాయకులు వెంకటేశ్, నవీన్, సునీల్, సుధాకర్, సతీశ్ పాల్గొన్నారు.

ట్రైసైకిళ్లు పంపిణీ

కోయిలకొండ, ఫిబ్రవరి 29: మండలంలోని దివ్యాంగ చిన్నారులకు ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కాళప్ప మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్ల లోపు దివ్యాంగ విద్యార్థులకు ప్రతి గురువారం ఎమ్మార్సీ భవనంలో పిజియోథెరఫీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్‌సింగ్, డాక్టర్ అక్బర్, ఐఈఆర్‌పీలు మన్యం, తిరుపతి, సీఆర్పీలు పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వాలి

రాజాపూర్, ఫిబ్రవరి 29 : మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గురువారం పంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఎంపీడీవో మచ్చేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకట్రాములు, కార్మికులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

- ఎస్పీ యోగేశ్ గౌతమ్

ర్యాంక్ వన్ స్టార్‌ను తొడుగుతున్న ఎస్పీ

నారాయణపేట, ఫిబ్రవరి 29 : పదోన్నతి సంతోషంతో పాటు బాధ్యతను పెంచుతుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బుచ్చన్న ఏఆర్ఎస్సైగా పదోన్నతి పొంది గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. గురువారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పదోన్నతి పొందిన బుచ్చన్నకు ఎస్సై ర్యాంక్ వన్ స్టార్‌ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ విధులు నిర్వర్తించినా ప్రజలకు మంచి సేవలందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఆర్ఐ శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సత్యనారాయణరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 29 : అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చంద్రమోహన్‌రెడ్డి తండ్రి మద్దూరి సత్యనారాయణరెడ్డిని గురువారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఇటీవల అనారోగ్యానికి గురై దవాఖానలో చేరి చికిత్స పొంది తిరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల బాధితుడి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన వెంట అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రంగన్నగౌడ్, కోఆప్షన్ మండల సభ్యుడు ఖాజాగోరి, చంద్రమోహన్‌రెడ్డి, దానియేలు, కొండన్న, మహేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 29 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎక్సైజ్ డిప్యూ టీ కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్, డీపీఈవో విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రమేశ్‌సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన విజయ్ భాస్కర్ రెడ్డికి వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ సహాఅధ్యక్షుడు నాథనియల్, ఉపాధ్యక్షుడు సనాతన బాలరాజు, జిల్లా నాయకులు చిన్ననాయక్, మధుకర్ పాల్గొన్నారు.

అందరికీ చేయూతనివ్వడమే లక్ష్యం

- కేబీఎస్ బ్యాంక్ ఎండీ దుర్గాప్రసాద్

ప్రత్యేక అవసరాల వారికి సామగ్రిని అందజేస్తున్న సిబ్బంది

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 29 : అందరికీ అండుబాటులో ఉంటూ చేయూతనివ్వడమే తమ లక్ష్యమని కేబీఎస్ బ్యాంక్ ఎండీ దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేబీఎస్ బ్యాంక్ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 75 మంది ప్రత్యేకావసరాలు గల వారికి ట్రైసైకిళ్లు, ఇయర్‌మిషన్ తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఎండీ దుర్గప్రసాద్ మాట్లాడుతూ కేబీఎస్ బ్యాంక్ బడా, చిరు వ్యాపారులు, రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారికి ఆర్థికంగా అండగా నిలబడుతుందన్నారు. ప్రత్యేకావసరాల వారిని గుర్తించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం, సీఎఫ్‌వో జే మురళికృష్ణ, జీఎం బి.సుధాకర్, నరేంద్రకుమార్, పరమేశ్వరరావు, అనంద్‌కుమార్, ఎల్‌డీఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 29: ప్రతి వాహనదారుడు, ప్రజలు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్పీ హర్షవర్ధన్ సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి స్టేడియం మైదానం వరకు రహదారి భద్రత, ప్రమాదాల నివారణ, సీపీఆర్ అవగాహనపై 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ఎస్పీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని, దీనికి కారణం రోడ్డు భద్రత ప్రమాదాలపై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన బోర్డుల్లోని సూచనలు సలహాలు పాటిస్తూ సురక్షితంగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వాహనదారులు, ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదాల్లో అపస్మారక స్థితిలో ఉన్నవారికి సీపీఆర్ నిర్వహించి ప్రాణాలు ఎలా కాపాడాలో ప్రభుత్వ వైద్యులు అవగాహన కల్పించారు. కొద్ది రోజులు కిందట అపస్మారక స్థితిలో ఉన్న మహిళకు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన పోలీసు సిబ్బంది, రామ్ గోవర్ధన్, ఎఆర్ హెచ్‌సీ వెంకట్ కుమార్, ఎఆర్ పీసీ 614, డాగ్ స్క్వాడ్ రఘు, డ్రైవర్ శివకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ చిత్తరంజన్, ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీలు, ప్రభుత్వ దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరిస్తాం

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29: ప్రయాణికుల ఫిర్యాదులు పరిష్కరిస్తామని మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత అన్నారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె ఫోన్‌లో ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో సిటీ బస్సు, గుడిగండ్లకు బస్సు నడపాలని ప్రయాణికుల నుంచి వినతులు వచ్చాయన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 29 : పట్టణంలోని శివశివానీ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా గురువారం వైజ్ఞానికి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనను ఎంఈవో మంజులాదేవి, కౌన్సిలర్ శశికిరణ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి అయూబ్‌ఖాన్ సందర్శించి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు, చైర్మన్ కోట్ల స్వస్తిక నర్సింహ్మారావు, కృష్ణయ్య, జయంతి, రిజ్వానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు డోకూర్ విద్యార్థి ఎంపిక

దేవరకద్ర, ఫిబ్రవరి 29 : రాష్ట్ర ఇన్‌స్పైర్ మనాక్ కార్యక్రమానికి మండలంలోని డోకూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 7వ తరగతి చదువుతున్న నవనీత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలారాం తెలిపారు. పాఠశాల విద్యార్థికి రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు ఎంపిక కావడంతో విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

మునిరంగస్వామి ఊరేగింపు

భూత్పూర్, ఫిబ్రవరి 29 : పట్టణంలోని శ్రీమునిరంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దెత్తున పాల్గొని ఊరేగింపులో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్ నాగమ్మ, కమిటీసభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి టీకాలు పంపిణీ

మాగనూరు, ఫిబ్రవరి 29: మండలంలో శుక్రవారం నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు వెటర్నరీ అసిస్టెంట్ వినయ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

మాగనూరు, ఫిబ్రవరి 29: మాగనూరు ఉమ్మడి మండలంలో ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య చాలా తక్కువగా ఉందని కూలీల సంఖ్య పెంచాలని డీఆర్డీవో రాజేశ్వరి సిబ్బందికి సూ చించారు. గురువారం మాగనూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాగనూర్ మండలంలో జాబ్ కార్డు సంఖ్య ఎక్కువగా ఉందని కూలీల సంఖ్య ఎందుకు తక్కువగా ఉందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీ పనుల్లో తప్పుడు లెక్కలు చూపితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీవో శశికళ ఎంపీవో జైపాల్ రెడ్డి, ఏపీవో ప్రవీణ్ కుమార్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

విమర్శించడమే ప్రతిపక్షాల పని

భూత్పూర్, ఫిబ్రవరి 29 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రతిపక్షాలను విమర్శించడమే తన పని అనుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ వివరాలు తెలిసి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో సాధ్యంకాని హామీలను ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడం చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం

పాలమూరు : పరీక్షా కేంద్రంలోకి క్యూలో వెళ్తున్న ఇంటర్ విద్యార్థులు

పాలమూరు, ఫిబ్రవరి 29: మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని 33 పరీక్ష కేంద్రాల్లో 9,852మంది విద్యార్థులకు 9,644 హాజరుకాగా 208 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను జిల్లా ఇంటర్ అధికారి శ్రీధర్‌సుమన్ పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాలను ఇంటర్మీడియట్ పరీక్షల చీఫ్ సూపరింటెండెట్స్ అదనపు సీఎస్, అధికారులు, స్క్వాడ్‌బృందాలు తనిఖీ చేశాయి.

బాలానగర్‌లో..

బాలానగర్, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్ తెలిపారు. రెండో సంవత్సరం జనరల్‌లో 378 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్‌లో 47మంది విద్యార్థులకు ముగ్గురు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఫిబ్రవరి 29 : ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలు రాశారు. 181 విద్యార్థులకు గానూ నలుగురు గైర్హాజరైనట్లు సూపరింటెండెంట్ సుగ్నేశ్ తెలిపారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 29 : జడ్చర్లలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్ష కేంద్రాల్లో గురువారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు మొత్తం 1,104 మంది విద్యార్థులకు గానూ 1075 మంది విద్యార్థులు హాజరయ్యారు. 29 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో సిట్టింగ్ స్క్వాడ్ దీపికలత, ఎంపీడీవో బాల్‌రెడ్డి పరీక్ష కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

నారాయణపేటలో..

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 29 : ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు గానూ సెట్ ఏ ప్రశ్నపత్రం ఎంపిక చేశారు. జిల్లాలో మొత్తం 3,980 మంది విద్యార్థులకు గానూ 3,883 మంది హాజరు కాగా 97 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

డీఈసీ బృందం ఉట్కూర్, మక్తల్, మాగనూర్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం కోస్గి, మద్దూర్, దామర్‌గిద్ద, సిట్టింగ్ స్క్వాడ్ బృందం కోస్గి, ధన్వాడ కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు కన్వీనర్ సుదర్శన్‌రావు తెలిపారు.

విజయవంతమైన 50 వ రోజు

SHOW TIMINGS: 11:30 AM, 02:30 PM
06:30 PM, 09:30 PM

అత్యద్భుతమైన గ్రాఫిక్స్‌తో, సకుటుంబ సమేతంగా పిల్లలు, పెద్దలు, అందరూ ఆదరించిన మా హనుమాన్ చిత్రం చిన్న సినిమాగా విడుదలై అతిపెద్ద విజయం